
భారత దేశపు జనాభా పెరిగినంత పెద్దఎత్తున పెరగకపోయినా, బొంబాయి శాంతాక్రుజ్ విమానాశ్రయంలో మాత్రం తగుపాళ్ళలో పెంపుదల ప్రారంభమయిన రోజుల్లో ఒకసారి రాజనాల రాజశేఖర్ మాతృభూమిని సందర్శించడానికి వెళ్ళి తిరుగుప్రయాణంలో హడావిడిగా లండన్ వస్తున్నాడు.

# దేముడు దారితప్పితే?

డా॥ సాయి రమేష్ (రాధ)



బేగంపేటలో నానా యిబ్బందులకీ గురై, అక్కడి విమానాశ్రయాధికారులతో వాదోపవాదాలకి దిగి, కిక్కిరిసివున్న సిటీబస్‌లో ప్రేలాడ్తూ గమ్యం చేరుకున్నట్లు, ఆలస్యంగా బయలుదేరిన యింటర్నల్ ఫ్లైట్‌లో పెద్ద పలుకుబడి ప్రయోగించి, స్టేండ్‌బై సీట్ ఒకటి సంపాదించి కట్టకడకి బొంబాయి చేరుకున్నాడు రాజశేఖర్, లంకణాలు చేసినవాడిలా బాగా నలిగిపోయి. మరో గంటలో బయలుదేరబోయే తన ఫ్లయిట్‌కోసం ఆత్రంగా బేగులు పట్టుకుని యింటర్నేషనల్ విమానాశ్రయంవైపు పురకలువేశాడు టాక్సీవాడికి ఓ పది రూపాయలు ఎక్కువ పడేసి.

గుంటూరు పచ్చళ్ళతో బరువెక్కివున్న హేండ్ బేగ్ ఓ చేత్తో, శ్రీమతి బట్టలతో, యిడ్లీపాత్రలతో మరింత బరువుగా వున్న సూట్కేసు మరో చేత్తో పట్టుకుని చెక్ యిన్ లాండ్ వైపు నడుస్తూ కంగారులో ఎవడికాలో తన్నుకుని తూలిముందుకు పడ్డాడు రాజశేఖర్. నిల్రదొక్కుకుని లేచి నిలబడ్తూ—'వెధవలు కనీసం సామానులు మోసుకోటానికైనా ట్రాలీలు తగినన్ని పెట్టుకుని తగలడచ్చుగా. ఎయిర్‌పోర్ట్ టాక్స్ అంటూ వందలకి వందలు వసూలుచేస్తారుకాని విమాన యాత్రికుల కనీస అవసరాలు మాత్రం గుర్తించి చావరు సన్నాసులు—' అని మనసులోనే మరోసారి అచ్చతెలుగులో తన దేశ దుర్వావస్థని ఎత్తిపోస్తూ చెక్ యిన్ డెస్క్‌వైపు నడిచాడు కుంటుతూ.

విడుదలయిన మొదటిరోజు సినిమాహాలు ముందు క్యూలు కట్టకుండా త్రొక్కిసలాడే ప్రేక్షకుల్లా ఎక్కడలేని జనాలతో ఎంతో రద్దీగా వుంది యింటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఆరోజు ఎందుకో? 'బాప్రే యింతమంది వున్నట్లుండి దేశాన్ని వదిలి వలసపోతే ప్రజాసమృద్ధికి ప్రపంచంలో పేరెన్నికైన ఈ పవిత్ర భారతదేశం పరువేం కావాలి' అనిపించింది కుటుంబనియంత్రణ విషయంలో గట్టిగా వాదించే డాక్టర్ రాజశేఖర్‌కి.


ఆ జనమంతా దేశాన్ని ఎడారిచేసి ఎగిరి వెళ్ళిపోదామనుకునే వెర్రి భారతీయులు కాదు. ఖరీదైన కాషాయవస్త్రాలు ధరించి, అర్ధనిమీలిత నేత్రాలతో హుందాగా అందరినీ ఒకేసారి ఆశీర్వదిస్తున్న ఓ అవతారపురుషుడికి ఫేర్‌వెల్ హారతులు యివ్వడానికి వచ్చిన మూఢభక్తులు— అని గ్రహించడానికి ఎంతోసేపు పట్టలేదు పరాయిదేశానికి అమ్ముడైపోయిన ఆ ఆంధ్రుడికి.

మనుషుల్ని .తోసుకుంటూ, మూటాముల్లె మోసుకుంటూ, అర్ధరాత్రి దాటుతోన్నా దేహాన్ని మాత్రం దహించేస్తోన్న వేసవి కాలపు వుక్కపోతకి చెమటలోడుస్తూ చివరికి బ్రిటిష్ ఎయిర్‌వేస్ చెక్ యిన్ కౌంటర్‌వైపు చేరుకున్నాడు రాజశేఖర్. చేతిలోని సగం బరువు ఓ నకిలీ దొరసాని చేతిప్రక్క తూకంమీద దించేసి బదులుగా ఆ ఆడపడుచు అందించిన బోర్డింగ్ పాస్, బేగేజ్ టేగ్స్ అందుకుని, ఆతృతగా చేతివాచీ చూసుకున్నాడు రాజశేఖర్.

"హాంగ్‌కాంగ్ నుంచి మీ ఫ్లయిట్ యిప్పుడే వచ్చింది... మీరు బయలుదేరేసరికి కాస్త టైమ్ పట్టవచ్చు... యు కెన్ రిలాక్స్ ఫర్ ఎ వైల్... అయ్ థింక్..." అంది ఆ భామామణి రాజశేఖర్ అవస్థ పసిగట్టి అర్థసంగతంగా హెచ్చరిస్తూ చిరునవ్వుతో థేంక్స్ చెప్పకుని ఓ ప్రక్కకు వచ్చి నిలబడ్డాడు. రణగొణ ధ్వనిపెడ్తోన జనసమూహాన్ని వారిమధ్య సజీవ శిల్పంలా నిలబడి, గుట్టుగా వూపిరి వుగ్గబట్టి వుండి వుండి ఏదో వుచ్చరిస్తోన్న స్వామీజీని, ఇరువైపులా వింజామరలు విసులుతోన్న సొగసైన ఓ యిద్దరు సుందరాంగుల్ని, ముందుపాదాలమీద మోకరిల్లి పట్టు రిట్టువిడవకుండా ఆయన్ని అదేపనిగా గుంజేస్తోన్న బండ భక్తుల్ని, వాళ్ళని దూరంగా నెట్టుతూ బాబాజీకి ఎలాంటి ఆపద, అలసట కలగకుండా కాపాడ్తోన్న ఓ ఖద్దరుబట్టల పెద్దమనిషినీ పరికిస్తూవుండిపోయాడు రాజశేఖర్ కొంతసేపు.

అంతలో ఓ పోలీసు యినస్పెక్టర్ లాటీ వూపుకుంటూ వచ్చి అతడి ప్రక్కన ఆగాడు "ఎవరా స్వామీజీ... మీకేమైనా తెలుసా!" అని అడిగాడు రాజశేఖర్ ఆంగ్లంలో వుండబట్టలేక. రాజశేఖర్‌వైపు ఎగాదిగా చూస్తూ "ఆయనెవరో

తెలీదా'' అంటూ వెటకారంగా నవ్వి "క్యాబాత్ హై భాయ్... భగవాన్ బ్రహ్మానంద బాబాజీ పేరు ఎప్పుడూ వినలేదా మీరు... అమితాబ్ బచన్ పేరు తెలియనివాళ్ళు ఎవరైనా వుండొచ్చునేమోకాని... భగవాన్‌జీ పేరు తెలియనివాళ్ళు మాత్రం హోల్ యిండియాలో ఎవరూ వుండరని నా నమ్మకం... చూడండి ఆ కనిపిస్తున్న ఖద్దరుటోపీ సేట్‌జీ ఎవరనుకుంటున్నారు... మహారాష్ట్రస్టేట్



గవర్నమెంట్‌లో నెహ్రూగారి టైమ్‌నుంచి పాతుకుపోయివున్న పరిశ్రమల శాఖామంత్రి. ఆ మధ్య ఇందిరమ్మ ఎమర్జెన్సీ పెట్టినప్పుడు తుడిచిపెట్టుకుపోవాల్సినవాడే కాని భగవాన్‌జీ బ్లెస్సింగ్‌తో బ్రతికి బయటపడిపోయాడు. ఆ పాత కాంగ్రెస్ వదిలి ఈ కొత్త కాంగ్రెస్‌లో చేరాలన్న బుద్ధి స్వతహాగా సేట్‌జీకి పుట్టింది కాదు. అంతా భగవాన్ బాబాజీ మహిమే అని చెప్పాల. భూత భవిష్యత్ కాలాలు యిట్టే చెప్పేస్తారు కాబట్టే భగవాన్‌జీకి అంతర్జాతీయంగా అంత పేరు వచ్చింది. ఈరోజు ఈ సందడంతా ఎందుకనుకున్నారు... బాబాజీ బ్రిటన్ వెళ్తున్నారు. అక్కడనుంచి అమెరికాకూడా వెళ్తారని వినికిడి. తిరిగి వచ్చేసరికి చాలా ఆలస్యమవుతుందని బాబాజీ భక్తులంతా ఎలా తండోపతండాలుగా వచ్చేస్తున్నారో చూశారా... ఆయన దర్శనం దొరకటమే నిజంగా మహాభాగ్యమని చెప్పాలి..." వుపోద్ఘాతంతో పాటు పెద్ద వుపన్యాసం

కూడా దంచేసి, రెండుచేతులూ జోడించి భగవాన్ బ్రహ్మానంద బాబాజీకి అంజలి ఘటించేశాడు ఆ తలనెరిసిన పోలీస్ యిన్‌స్పెక్టర్, నిలబడ్డచోటే పూజల్లో నిమగ్నమవుతూ. మర్యాదకోసం పళ్ళు యికిలిస్తూ హరికథ కాస్త ఆలకించాడు రాజశేఖర్. పచ్చళ్ళజాడీలతో నిండిన హేండ్‌బేగ్ పెద్తున్న యిబ్బందిని ఏమూలో కాస్సేపు దించుకుని కూర్చుందామని పిల్లిలా ప్రక్కకు తప్పుకున్నాడు పోలీసుమామ కళ్ళువిప్పి చూసేలోపల.

అంతలో ఓ నిశ్శబ్దతరంగంలా స్వామీజీకి జైజైలు కొడ్తూ పెనుతుఫానులా ఆయనవెనుక భక్తపరివారం కస్టమ్స్‌లాండ్‌వైపు కదిలారు.

భగవాన్‌జీ మాత్రమే లోపలికి వెళ్ళాలన్నట్లు సైగచేసి చెప్పాడు గేటు దగ్గరవున్న అధికారి. వెనక్కితిరిగి యిబ్బందిగా చూశారు భగవాన్‌జీ, తనని అనుసరించి వస్తోన్న రాష్ట్రమంత్రిగారివైపు. మంత్రిగారు ముందుకు వచ్చి కస్టమ్స్ అధికారి [illegible]

## శేషేంద్రజాలం

ఒక అందమైన పాయెం అంటే
దానికి ఒక గుండె ఉండాలి
అది కన్నీళ్ళు కార్చాలి
క్రోధాగ్నులు పుక్కిలించాలి
పీడితుల పక్షం అవలంబించి
మనిషి రుణం తీర్చుకోవాలి
కాలపు బరువుల్ని మోయాలి
బ్రతకడానికి పద్యం ఒక కోట
బురుజు కావాలి
పద్యం మనిషి విజయానికి
ఒక జెండా అయ్
ఎగరాలి

— శేషేంద్ర

కర్కశకఠోరంగా ఏదో కూశారు. దానితో ఆ అధికారి రెచ్చిపోయి వల్లకాదన్నట్లు చేయి అడ్డంపెట్టాడు మంత్రిగారిని లోపలికి రానివ్వకుండా. వెంటనే ఓ పోలీసు సూపరిన్‌టెన్‌డెంట్ మూకలోంచి ముందుకుదూకి, బందిపోటు దొంగ ఎవడో చేతికి చిక్కినట్లు బలంగా కస్టమ్స్ అధికారి భుజంపట్టుకుని బండగా ఏదో చెప్పాడు. ఇద్దరిమధ్య కాస్సేపు మంతనాలు కొనసాగాయి. ఆఖరికి అధికారులు లాలూచీపడ్డారు. ఇంతలో లోపలికి వెళ్ళాల్సిన విమాన యాత్రికులు, భక్త బృందం వెనుకపడి దారి కానలేక త్రోసుకుంటూ త్రొక్కుకుంటూ తమ ఫ్లైట్ ఎక్కడ తప్పిపోతుందో అని తహతహలాడుతున్నారు, తలకొకవిధంగా భారతీయ తీరుతెన్నుల్ని ఆంగ్లంలో తిట్టిపోస్తూ!

మొత్తానికి భగవాన్‌జీ కస్టమ్స్‌లాండ్‌లో కుడికాలు మోపారు. పలుకుబడితో ప్రత్యేకానుమతి సంపాదించుకున్న మంత్రిగారు అడుగులో అడుగువేస్తూ బాబాజీని విడవకుండా, కస్టమ్స్‌లాండ్ కర్టెన్స్‌వెనుక కనుమరుగయ్యారు ఆయనతోపాటు. అంతవరకూ తదేకంగా ఆ తతంగాన్ని గమనిస్తోన్న రాజశేఖర్ వీక్షణాలకి హఠాత్తుగా — ఎవరో విరామం ప్రకటించినట్లయింది!?

** ** **

అందరూ ఎక్కితేనేగాని విమానం ఎగరదని తెలిసివుండికూడా ఒకరినొకరు త్రోసుకుంటూ ఎయిర్ క్రాఫ్ట్‌లోకి చొరబడ్తోన్న నానాజాతీయులవైపు పరిశీలనగా చూస్తూ, మనసులో మాతృభాషలో మరోసారి ఛలోక్తులు విసురుకుంటూ విమానం ఎక్కి తనసీట్ నెంబర్ వెదుక్కోటంలో నిమగ్నమయ్యాడు రాజశేఖర్ ఓ పదినిమిషాలు.

కోరుకున్నట్లే కిటికీదగ్గర కూర్చోటానికి సీటు దొరికింది కాని పచ్చళ్ళజాడీల బేగ్ ఎక్కించటానికి మాత్రం లగేజ్ లాకర్‌లో చోటుమాత్రం లభించలేదు.

కుటుంబనియంత్రణ సంగతి మర్చిపోయిన ఓ గుజరాతీ కుటుంబం అప్పటికే చుట్టుపక్కల సీట్లకి చెందిన కేబిన్ లన్నింటిలోనూ తమ సామానులు కూరేసి అంతటితో వూరుకోకుండా మిగిలిన చిల్లర వస్తువులన్నీ చిందరవందరగా సర్దేసి, పారామెయిల్‌లో త్రీటయిర్ కంపార్ట్‌మెంట్‌లా తయారుచేశారు క్రిందంతా. గత్యంతరంలేక పచ్చళ్ళబేగ్ కాళ్ళదగ్గర కుక్కుకుని కూర్చున్నాడు శేఖర్ యిబ్బందిగా పట్టిచ్చినందుకు బామ్మని, కట్టిచ్చినందుకు అర్ధాంగి అరుంధతినీ, తిట్టేధైర్యంలేక పదేపదే తలచుకుంటూ.

మరో ఐదునిమిషాలకి ఓ అందమైన ఎయిర్ హోస్టెస్ వచ్చి ఆగింది అతడి సీటుదగ్గర. రెప్పవేయకుండా చూశాడు రాజశేఖర్ ఓ చిత్రమైన దృశ్యాన్ని. రెండు చేతులూ జోడించి భగవాన్ బాబాజీకి స్వాగతంచెప్తూ ఎక్జిక్యూటివ్ క్లాస్‌వైపు దారి చూపిస్తోంది బంతిపువ్వులాంటి ఆ బ్రిటిష్ దొరసాని. పీక్కొనిపోయిన ముఖంతో పీచులాంటి గడ్డంతో నీరసంగా వున్న ఆ మహానుభావుడి వాలకం చూస్తుంటే వాళ్లా రోజులుగా వుపవాస వ్రతం చేస్తున్నాడేమో అనిపించింది శేఖర్‌కి. సీట్లోంచి లేచి నిలబడి స్వామీజీనే చూస్తూ వుండిపోయాడు విమానంలో వున్న ఎందరో భారతీయులతోపాటు. చాలామంది గుజరాతీ మార్వాడీలు బాబాజీని తాకి చేయి తలమీద పెట్టుకుని తమని తాము పునీతం చేసుకుంటున్నారు. భగవాన్‌జీ సంగతి ముందుగా తెలిసివుండో లేక ఆ బక్కపలచని ఋషిపుంగవుడు విమానం నడవలో ఎక్కడ పడిపోతాడో అన్న అపోహతోనో (అసలు కారణం భగవాన్‌జీని సృష్టించిన ఆ భగవంతుడికే తెలియాలి మరి). ఆయనవైపే జాలిగా చూస్తున్నారు కొందరు తెల్లవాళ్ళుకూడా. మొత్తానికి ఎంతోమంది చూపులు ఆకట్టుకుని, నెమ్మదిగా నడుస్తూ ఆ నీరజాక్షిని వెంబడించి వెళ్ళిపోయారు భగవాన్ బ్రహ్మానంద స్వామీజీ, మరోసారి రాజశేఖర్ కళ్ళల్లోంచి మటుమాయమయ్యి, డబ్బున్నవాళ్ళు కూర్చునే చోటికి చేరుకుంటూ?

విమానం గాలిలో తేలింది. కాలం రెక్కలు కట్టుకుని ఎగిరింది. మరో పదిగంటల జీవితకాలం యిట్టేగడిచిపోయింది. అందులో అయిదారు గంటలు గురకలు తీస్తూ గడిపేశాడేమో, అప్పడే లండన్ వచ్చేశామా అనిపించింది రాజశేఖర్‌కి, కిలకిలారావంతో ఓ నాజూకు నెలబాలచేసిన ఫ్లైట్ ఎనౌన్స్‌మెంట్ తియ్యగా వినిపించటంతో. పచ్చళ్ళ జాడీల హేండ్‌బేగ్ పదిలంగా కాళ్ళక్రిందనుంచి తీసి ఖాళీగావున్న ప్రక్కసీట్లో పెట్టాడు. అంతవరకూ ఆ సీట్లో కూర్చుని ప్రయాణంచేస్తోన్న యిటాలియన్ దొర ఓ గంట క్రితం రోమ్‌లో దిగిపోయాడన్న సంగతే పట్టించుకోలేదు శేఖర్ గాఢనిద్రలో నిమగ్నమై.

విమానం హీత్రో ఎయిర్‌పోర్ట్ చేరుకుంది నిండు గర్భిణిలా. ఎయిర్ క్రాఫ్ట్ మెల్లగా టెర్మినల్ త్రిలోని తన గూటిలోకి వెళ్ళి ఆగింది. ప్రసవవేదన అనుభవిస్తూ లేబర్ రూమ్‌లో అడుగుపెట్టిన ఆడపడుచులా. ఎప్పటిలా యాత్రికులంతా, సినిమా అయ్యీఅవ్వటంతో సీట్లు వదిలి పారిపోయే (జనగణమన వినే ఓపికలేని) ప్రేక్షకుల్లా మూకుమ్మడిగా ఒకరినొకరు త్రోసుకుంటూ విమానం గేటు మీద దండయాత్ర ప్రకటించారు. శేఖర్ మాత్రం సందడి తగ్గేవరకూ సీట్లోంచి లేవలేదు.

బంగారు బొమ్మలాంటి ఓ బ్రిటిష్ దొరసాని గుమ్మందగ్గర వయ్యారంగా నిలబడి అరిగిపోయిన రికార్డ్‌లా, పాడిందేపాటలా ఒకేరకమైన వీడ్కోలు వాక్యాలు వల్లిస్తోంది విమానయాత్రికులందరికీ.

దొరసానికి థేంక్స్ చెప్పి బయటకు వస్తోన్న శేఖర్— 'శాంతి-శాంతి' అన్నమాటలు వినిపించటంతో చటుక్కున ఆగి, వెనక్కుతిరిగి చూశాడు. తనకి బైబై చెప్తోన్న విమాన సిబ్బందిని, అలవాటు ప్రకారం చేయెత్తి దీవిస్తున్నారు భగవాన్ బ్రహ్మానంద బాబాజీ ఎవరో తనకోసం ఎదురువస్తారన్నట్లు గుమ్మందగ్గరే నిలబడిపోయి?

ఆయన ఎంతకీ కదలకపోవడం చూసి ఒక ఎయిర్ హోస్టెస్ దగ్గరకి వచ్చి-'యు హేవ్ టు గో దిస్ వే సర్ ..' అంటూ సొరంగంలా వున్న చక్కని పుంతదారివైపు చేయెత్తి చూపించింది. కొండల్లో, గృహల్లో తపస్సైతే చేశాను కాని, యిలాటి సొరంగాల్లో మాత్రం వుక్కిరి బిక్కిరి అవుతూ ఎప్పుడూ విహారయాత్రలు సలప లేదు, అన్నట్టు భగవాన్‌జీ బేలగా చూస్తున్నా పట్టించుకోకుండా తమ పని పూర్తయినట్టు తెలివిగా ఎయిర్ క్రాఫ్ట్‌లోకి తప్పుకున్నారు విమాన సిబ్బందంతా.

ముందు ఎక్కడికి వెళ్ళాలో ఏం చేయాలో తోచ లేదు ఆ మునీశ్వరుడికి. క్షణకాలం కళ్ళు మూసి తెరిచి తన తపశ్శక్తంతా కూడదీసుకుని తెలివి తెచ్చుకున్నట్టు తెప్పరిల్లి నలుగురూ నడుస్తున్న వైపు అడుగులు వేశాడు భగవాన్‌జీ క్రరపాదుకలు టకటకలాడిస్తూ.

అంతవరకూ ఆయన్ని ఓ కంట కనిపెడ్తూ వస్తున్న రాజశేఖర్ యిమ్మిగ్రేషన్ లాంజ్‌లో, గుంపులుగుంపులుగా కదలాడ్తోన్న జనం మధ్య చిక్కుకుని తన వీసా గొడవలో పడి భగవాన్ బాబాజీ ఆచూకీ కోల్పోయాడు, తాత్కాలికంగా.

బేగేజ్ బెల్ట్‌మీద బోల్తాపడి వయ్యారంగా దిగిన తన సూట్కేసు అందుకుని ట్రాలీ మీద భారాలన్నీ మోపి హుషారుగా కస్టమ్స్ లాంజ్ వైపు వచ్చాడు శేఖర్. ఎన్నడూ లేనిది కస్టమ్స్ ఆఫీసర్ ఒకడు దారికి అడ్డంపడి 'అయ్ హేవ్ టు చెక్ యువర్ బేగేజ్-- వుడ్ యు కమ్ దిస్ వే-'' అన్నాడు అధికారపూర్వకంగా,తనేదో అంతర్జాతీయ దొంగ రవాణాదారుడైనట్టు తన సంచిలో నల్ల మందు ఏదో వుందన్న సమాచారం చారుడి ద్వారా ముందే అందింది అన్నట్టు ముఖం చిట్లించి అనుమానంగా చూస్తూ 'ష్యూర్' అంటూ కావాలనే పచ్చళ్ళ జాడీలు వున్న హేండ్‌బేగ్ ముందు విప్పి చూపించాడు శేఖర్.

గుప్పుని కొట్టిన ఆవపిండి కంపుతో, ఘాటైన గొల్లప్రోలు మిరపకారం వాసనతో తెల్లదొర ముక్కుపుటాలు అదిరిపోయాయి. భరించలేక తల త్రిప్పుకుని

'దట్సాల్ రైట్-- దట్సాల్ రైట్' అంటూ అసలు సూట్కేసు తనిఖీ చేయకుండానే 'తమరు దయచేయవచ్చు' అన్నాడు లోలోపల ఏదో గొణుక్కుంటూ.

రాజశేఖర్ కి మాత్రం ఎగిరిగంతేసి చంకలుగుద్దు కోవాలనిపించింది, మర్యాద అడ్డువచ్చి ఆగిపోయాడు కాని, పడ్డ శ్రమంతా మర్చిపోయి పట్టే యిచ్చినందుకు బొమ్మకి, కట్టేయిచ్చినందుకు కట్టుకున్న శ్రీమతికీ మనసులోనే స్పెషల్ థేంక్స్ చెప్పుకుని, విజిటర్స్ లాంజ్ లోకి వచ్చాడు, ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ.

తిన్నగా ఫోన్ బూత్ కి వెళ్ళి వచ్చి కలక్ట్ చేసుకోమని తన స్నేహితుడు విశ్వనాథానికి ఫోన్ లో సందేశం అంద జేసి బయటకు వచ్చాడు. డాక్టర్ విశ్వనాథం షెపర్డ్స్ బుష్ అనే ప్రాంతంలో వున్న తన నివాసం దగ్గర నుంచి హీత్రో ఎయిర్ పోర్ట్ కి కారులో వచ్చి చేరుకోటానికి గంట పైగా పడ్తుందని శేఖర్ కి తెలుసు. అందుకే అతడు వచ్చేవరకూ విమానాశ్రయం వరండాల్లో పడిగాపులు పడ్తూ దేవులాడడం యిష్టంలేక, ఎస్కలేటర్ ఎక్కి పై అంతస్థులో వున్న విజిటర్స్ రెస్టారెంట్ లోకి వెళ్ళి పిట్ట గోడ ప్రక్కన చోటుచేసుకుని కూర్చున్నాడు, గత్యంతరం లేక కషాయం లాంటి ఓ కప్పు కాఫీ కొనుక్కుని సేవిస్తూ, క్రింద సందడిగా కనిపిస్తోన్న విమాన యాత్రి కుల్ని ఓ కంటకనిపెడ్తూ.

చేతిలో భగవద్గీత పెట్టుకుని, చంకకి చిన్న సంచి తగిలించుకుని మెల్లగా బయటకు వచ్చారు భగవాన్ బ్రహ్మానంద బాబాజీ. లయబద్ధంగా చప్పుడు చేస్తోన్న అరికాలి పాదుకలతోపాటు, ఎర్రటి బురకాలో ఒబ్బిడిగా యిమిడిపోయిన శ్రీ స్వామివారి అవతారం అక్కడున్న అంతర్జాతీయుల్ని విశేషంగా ఆకట్టుకుంది. అమెరికన్ పాప్ స్టార్ ఎవరో సగటివేషం ధరించి దిగాడా అన్నట్టు పడిపడి చూస్తున్న ఆంగ్లేయ ముఖాలు కొన్నిమాత్రం ఆశ్చర్యంతోనో, అసహ్యంతోనో విప్పారి ముదుచుకు పోతున్నాయి ఆయన్ని చూడగానే.

భగవాన్ జీ గురించి తెలిసిన అక్కడున్న కొందరు హిందువులు మాత్రం యాదృచ్ఛికంగా చేయెత్తి దణ్ణం పెడ్తున్నారు స్వామివారికి. ఎగతాళి చేస్తున్న ఎదిగీ ఎదగని కుర్ర భారతీయుల్నీ, ఎదలో మొక్కుతోన్న ఎదిగిన పెద్దల్నీ అందరినీ ఒకేలా మౌనంగా దీవిస్తూ, కటిక చీకటిలో, అలవాటులేని కాలిబాటలో పుజ్జాయింపుగా అడుగులువేస్తూ దారివెదుక్కున్నట్టు పట్టీపట్టీ అడుగులు వేస్తూ విజిటర్స్ లాంజ్ చివరికి చేరుకుని, హఠాత్తుగా ఆగిపోయాడు భగవాన్ జీ. ఇంకా చాలా దూరం తీసుకు వెళ్తుందనుకున్న రాజబాట వున్నట్లుండి గండిపడ్డ గట్టులా ఆగిపోతే కలిగే బెంగ భావం ఒకటి బాబాజీ చిక్కని వదనాన్ని కారుమబ్బులా ఆవరించటం, సరిగ్గా అదే సమయానికి, తినుబండార శాలలో తీరుబడిగా కూర్చుని ముసిపూసిన మాయని తెల్లవాళ్ళ ముఖాల్ని తిలకిస్తోన్న రాజశేఖర్ చూపుల్ని ఆ దృశ్యం ఆకట్టుకోడం అంతా ఏదో అమెరికన్ సినిమాలో షూటింగ్ సన్నివేశంలా చిత్రంగా జరిగిపోయింది!

పూలమాలలు పట్టుకుని ప్రియభక్తులు ఎవరూ ఎదురురారే అన్నట్టు కొన్నిక్షణాలు అక్కడే నిలబడి పోయి ఆత్రంగా దిక్కులు చూశాడు భగవాన్ బ్రహ్మా నంద బాబాజీ బిక్కుబిక్కుమంటూ. కొందరు భారతీయులు చూసీ చూడనట్టు ఆయన ప్రక్కనుంచి వెళ్ళి పోతున్నారు, మరికొందరు మాత్రం స్వామీజీకి నమస్తే అని ప్రక్కకు తప్పుకుంటున్నారు, హడావిడిగా. కాని ఏ ఒక్కరూ దగ్గరకు వచ్చి "తమకి ఏంకావాలి?" "ఎవరి కోసం తమరి ఎదురు చూపులు?" అని మాత్రం అడగలేదు.

భగవాన్ జీ చూపుల్లో ఆందోళన అధికమవుతోంది.

కదిలితే కాలుజారుతుందేమో అన్నట్టు అక్కడే అలాగే మరో పావుగంట గుడిలో దేముడిలా నేలకి అతుక్కుని నిలబడిపోయాడు బాబాజీ.

అయినా ఎవరూ వచ్చి ఆయన కాళ్ళ మీద పడ లేదు. మెడలో దండలు వేసి హారతులూ పట్టలేదు.

కంగారుగా ముడివిప్పి, కండువా కొంగుకి కట్టితెచ్చు కున్న ఓ చిరుకాగితం బయటకుతీసి ప్రక్కనే కనిపించిన ఓ సర్దారుజీకి చూపిస్తూ సహాయంచేసి పెట్టమని బ్రతిమిలాడాడు భగవాన్ జీ.

గారడీవాడిలా గాలిలో చేతులువూపుతూ ఏదో సర్ది చెప్పి ప్రక్కకుతప్పుకున్నాడు ఆ బ్రిటిష్ భారతీయుడు, తనకెందుకొచ్చిన గొడవన్నట్టు.

దిక్కుతోచక దిక్కులు వెదికాడు భగవాన్ బాబాజీ దిగాలుపడ్తూ.

ఇంతలో ఓ ఆంగ్లేయుడు ఆయన ప్రక్కకు వచ్చి పలకరింపుగా పిట్టలా నవ్వాడు స్వామివారి అవతారంవైపు ఎగాదిగా చూస్తూ.

'ఈ నెంబరుకి ఫోన్ చేసి పుణ్యం కట్టుకుంటావా నాయనా...' ఆ ఆంగ్లేయుడ్ని అర్థించాడు బాబాజీ తన మాతృభాష మరాఠీలో మాటల్ని స్వచ్ఛంగా వుచ్చరిస్తూ.

'దేరార్ ప్లెంటీ ఆఫ్ యువర్ కంట్రీమెన్ ఎరౌండ్ హియర్ మై డియర్ సెయింట్.. వై డోంట్ యు ఆస్క్ దెమ్..' అంటూ వెటకరించి వెళ్ళిపోయాడు ఆ తెల్లదొర విషయం అర్థంగాక.

బేజారెత్తిపోయాడు బాబాజీ. కళ్ళు బైర్లుకమ్మటంతో పలుక్కున చతికిలబడిపోయాడు నిలబడ్డచోటే.

అంతవరకూ తమాషా చూస్తోన్న రాజశేఖర్ తన కేమీ పట్టనట్టు వూరుకోలేకపోయాడు 'పాపం స్వామీజీ ఎందుకంత అవస్థపడ్తున్నాడో.. అసలు కథ ఏమిటో' అనుకుంటూ వివరాలు కనుక్కుందామని వేదికదిగి వచ్చాడు రాజశేఖర్.

"క్యా తకలీఫ్ హై జీ .." అంటూ వచ్చీరాని హిందీలో స్వామీజీని పలకరించాడు.

స్వదేశస్థుడి గొంతుక చెవిలో మ్రోగగానే భక్తుడే తనకోసం ప్రసన్నమయినట్లు ముఖం ప్రఫుల్లం చేసు కున్నాడు ఆ మునీశ్వరుడు.

"క్యా కహూ బేటా.." అటూ గుక్కతిప్పుకో కుండా గోడు వినిపించుకుని — "షాయద్ తుమే భగవాన్ హీ భే జాతా.. హమారా మదద్ కరో బేటా.. మేరే పాస్ అంగ్రేజీ కరెన్సీ భీ నహీ.. ఫోన్ కైసే కరూ.. హరేరామ్ యే లోగ్ కహా మర్ గయా.." అంటూ హిందీలో మరాఠీలో, తనకోసం ఎదురు రావాల్సిన బ్రిటిష్ భక్త బృందాన్ని నోటికొచ్చినట్టు నిందిస్తూ, సుమారు శపించినంత పనిచేశాడు భగవాన్ జీ.

## స్వాగతం

ఎవరు వారు మీరేనా
స్వామీ! వినాయకా! నమస్కారం
లోపలెంత కుళ్ళున్నా
లుకలుకమనే పుళ్ళున్నా
లోకమెంత పుచ్చిపోయినా
కుచ్చితాలతో విచ్చిపోయినా
చిరునవ్వుల తోరణాలు
విరచించుట సంస్కారం
వెనువెంటనె పడవేయుట
రాజకీయ పురస్కారం.
ఎంతకాలమయ్యా! ఈ ముసలి ఎలుక
వాహనం
సుంతతీపిలేని వట్టి ఉండ్రాళ్ళతో భోజనం.
నీ భక్తులు - ప్రజా (అ) హితాను రక్తులు
సకల ప్రపంచ సంపత్సౌ భాగ్య భోక్తలు
కల్లక పట మెఱుగని మహా
(అ)మాయకులు
పడిపోయే నీ గుడి కోసం
గడియించిన పసిడి శలాకలు
నోరులేని నీ నైవేద్యం కోసం
నోర్లు కొట్టి కూర్చిన లక్షలు
నిట్టాడికి నోచుకోని
మట్టి గుడిసె స్థానంలో
నిర్మించే రమ్యమైన
సుందర గగన హర్మ్యానికి,
ఫలాహారం చేస్తున్నారు,
నైవేద్యం కావిస్తున్నారు.
స్వామీ!
ఇంకా గరికలు జిల్లేళ్ళేనా నీ దక్షిణ?
వంకర గుంజీళ్ళేనా నీ శిక్షణ?
గరిసెలు నిండిన స్వర్ణం
కళ్ళు జిగేల్ మనే సువర్ణం
'బారు' గదులలో 'బీరు'పోని పర
దారల కౌగిళ్ళలో శిక్షణ
కాదంటే అధికారం కోసం ప్రదక్షిణ.

ఇది వారి స్వార్థాని కనుకొనేవు ఓ దేవా!
కాదు కాదు - అదే వారి ప్రజాసేవ. అందుకే
లోకానికీ సుభిక్షత.

అందుకో మా ఈ భిక్షల
స్వాగతం - దేవా! స్వాగతం.

-మొవ్వ వృషాద్రిపతి

బయలుదేరేముందు బొంబాయిలో పరవశిస్తూ పూజించిన భక్తులందరిచేతా జేజేలు కొట్టించుకుంటూ దేదీప్యమానంగా ప్రకాశించిన భగవాన్ బ్రహ్మానంద బాబాజీయేనా ఈ వ్యక్తిఅనిపించింది రాజశేఖర్‌కి ఆయన వాలకం చూడగానే.

సర్లే భృగుడంతటివాడికి బుగ్గనిండా, విశ్వామిత్రు డంతటివాడికి వెన్నునిండా ఆగ్రహం వుండగాలేనిది ఈ కలికాల బాబాజీకి కాస్తంత అసహనం, ఆవేశం వుండ టంలో పెద్దగా ఆశ్యర్యపడాల్సింది ఏముంటుంది.. అంతా పరిస్థితుల ప్రభావం - అనుకుంటూ పొరపాటు పొరపాటున "రోమత్ బాబాజీ" అంటూ హిందీ సినిమాలు చూసి నేర్చుకున్న డైలాగు ఒకటి ఓదార్పుగా వల్లించి, బాబాజీ యిచ్చిన టెలిఫోన్ నెంబరు తీసుకుని ఫోన్ చేయటానికి వెళ్ళాడు రాజశేఖర్.

నెంబర్ రింగ్ అయిందికాని ఫోన్ మాత్రం ఎవరూ ఎత్తలేదు, ఎంత వేచినా. విసుగెత్తి వెనక్కు వచ్చి విషయాన్ని నెమ్మదిగా బాబాజీ చెవిలో వూదాడు శేఖర్.

ఆ వార్త విని తట్టుకోలేక తల్లడిల్లిపోతూ కంటతడి పెట్టాడు భగవాన్ బాబాజీ. ఆయన ఆవేదన చూడగానే రాజశేఖర్ మనసు జాలితో జావయింది.

భగవాన్‌జీ భుజం పట్టుకుని నిమురుతూ- "డోంట్ వర్రీ బాబాజీ-- తుమ్హారా భక్త్‌లోగ్ షాయద్ ఆతాహీ హోగా-- యింగ్లండ్ మే ట్రాఫిక్ బహుత్ బడా హోతాహైనా .." 'ట్రాఫిక్ జామ్‌ని ఏమంటారో హిందీలో.. వెధవది హిందీ సరిగ్గా వచ్చి ఏడ్వదు మనకి' అని మధ్యలో తనని తాన తెలుగులో తిట్టుకుంటూ ఆ అవతార పురుషుడికి నచ్చచెప్పటానికి ప్రయత్నించాడు రాజశేఖర్.



ఫోటో: ఎస్. ఆంజనేయులు, తుళ్ళూరు

"దేశంకాని దేశం తీసుకు వచ్చి.. ఈ విషమ పరిస్థితిలో ఎందుకు యిరికించావయ్యా చిన్నిక్రిష్ణయ్యా. హరేరాం.. అబ్ మై క్యాకరూ గర్ కైసే జా ఊ .." చేతుల్లో తలదాచుకుని చిన్న పిల్లాడిలా విలపిస్తోన్న స్వామీజీని చూస్తుంటే శేఖర్ మనసు మరింత ద్రవించి పోయింది. సినిమాల్లో దుఃఖం సీన్‌లు చూడలేక సీట్లో కుదించుకుపోయి కూర్చునేవాడురాజశేఖర్ యిండియా వదిలేవరకూ. ఇంగ్లాండ్ వచ్చి మనిషైతే రాటు తేలా డేమోకాని మంచు ముక్కలా మనసులో పేరుకుపోయిన వుదార భావం మాత్రం అలాగే వుండిపోయింది. వేడెక్కుతున్న పరిస్థితుల ప్రభావంతో అదికాస్తా కరగ టం ప్రారంభించింది.ఫలితంగా రాజశేఖర్‌లో ఔదార్యం వెల్లువై ప్రవహించింది.


'నీ భక్తుల వూరు వునికి తెలుసుకోకుండా యింత దూరం ఎలా వచ్చావయ్యా వెర్రిస్వామీజీ' అని మనసు లోనే మందలిస్తూ మరోసారి వివరాలు చెప్పమని అడి గాడు భగవాన్‌జీని.

"వీధి వాడ తెలుసుకోకుండా ఎలా వచ్చావంటే ఏం చెప్తానయ్యా.. అంతా నా ఖర్మ.. ఈ వెధవ ఏర్పాటు లన్నీ చేసింది ఎవరనుకుంటున్నావు .. నేను కాదు-నా ప్రథమ శిష్యుడు రాజమల్లు వున్నాడు చూశావు .. వాడు.. ఏదో యిక్కడున్న బ్రిటిష్ భక్తులంతా నా పూజ చేసుకుని తరించాలని తహతహలాడ్తున్నారన్నాడే కాని యిలా దేశంకాని దేశం పంపించి నన్ను నట్టేట్లో ముంచుతాడనుకోలేదు.. ఆఖరికి యిదయ్యా నా ప్రియ శిష్యుడు నాకు ముట్టచెప్పిన గురుదక్షిణ.. అసలు ఆ భక్తులెవరో .. ఎక్కడ వున్నారో సరిగ్గా తెలుసుకుని' చావలేదు సరికదా కనీసం యిక్కడ నన్ను ఆదుకునే వాడు ఎవడో కూడా కనుక్కోలేదు.. వెధవ సన్యాసి.. హరేరామ ఈ దేశం కాని దేశంలో తలదాచుకోటానికి, నాకు నీడ ఎవడిస్తాడు.. కదుపులో చల్ల కదలకుండా. కుటీరంలో కూర్చుని వేలాది భక్తులకి వుపదేశం చేస్తుండే వాడ్ని హాయిగా.. వీడి శిఖ తరగ-దారీ తెన్ను తెలియని చోటకి తీసుకొచ్చి నా జన్మ మలినం చేసేశాడుకదా.. హేరామ్..అబ్ మేరా క్యా హోగా .. యిప్పుడు ఆ వెధవ లెవ్వరూ కనిపించకపోతే నా గతేంకాను.. బాబ్బాబు నువ్వే ఏదో సహాయంచేసి నన్ను ఈ కష్టం నుంచి గట్టెక్కించావంటే ఆజన్మాంతరం నీకు రుణపడి


# ఒకే బిళ్ళ నొప్పిని మాయం చేసే



# స్టాపేక్




తలనొప్పి, ఒళ్ళునొప్పి,
ఫ్లూ మరియు
పళ్ళ నొప్పులను
తృటిలో మాయం చేసే
ఉపశమనం కలిగించే
ఏకైక ఫార్ములా
ఒక్కమాత్ర

Adept-M/PP/101/84

# విదేశాలలో వినాయకుడు



దశభుజ లక్ష్మీ గణపతి

భారతదేశపు పండుగలలో అతి ముఖ్యమైనది వినాయక చవితి. ఈ పర్వదినాన్ని ఆసేతు హిమాచలం అన్ని వర్గాల ప్రజలు పాటిస్తారు. భారతదేశంలో ముఖ్యంగా దక్షిణ ప్రాంతములో బడి, బావి లేని గ్రామాన్ని చూడవచ్చునేమో వినాయక విగ్రహం లేని గ్రామము కానరాదేమో? ప్రముఖ జాతీయ నాయకుడు శ్రీ బాలగంగాధర తిలక్ ఈ పండుగను జాతీయ పండుగగా ప్రకటించి జాతిని సమైక్యపరచడం చేతనే భారతదేశానికి స్వతంత్ర్యము వచ్చినదని కొందరి విశ్వాసము.

హిందూ దేవతలలో వినాయకుడికి ప్రథమ స్థానము. ఇతడిని కొందరు శివుడి ప్రతిరూపమని, మరికొందరు చీకటిని పారద్రోలి జగత్తుకు వెలుగును ప్రసాదించే సూర్య భగవానుడని, మరికొందరు కృష్ణుని ప్రతీక అని, బౌద్ధులు అవలోకేశ్వరుడని, దేవి ఉపాసకులు పార్వతీదేవి ప్రతీకయైన గణేశ అని, రైతులు సస్యదేవత అని భావించి కొలుచుచున్నారు.


వినాయకుని పూర్వము భారతీయులు విదేశాలకు వలస వెళ్ళునపుడు తమ వెంట తీసుకువెళ్ళేవారని అక్కడ లభ్యమవుతున్న వినాయక విగ్రహాలు తెలియ జేస్తున్నాయి. 'హెర్మియన్' అనే గ్రీకు చక్రవర్తి గణపతి ఆరాధకుడు. రోమ్ నగరము నందు 'గణవ్-అను పేరున, బర్మాలో 'మహాపిన', టిబెట్‌లో 'త్రోన్‌గ్రాక్, జపాన్‌లో 'కాంగ్‌టన్', 'వినాయక్‌షెత్' అను నాలుగు తలలు లేక ఆరు చేతులు, మూడు తలలు తలకు మూడు కండ్లు కల వినాయకుడు ఇండోచైనాలో నాలుగు తలలు, నేపాల్‌లో ఐదు తలలు, పది చేతులు వున్న హేరంబ గణపతి, జంబూ ద్వీపంలో 'వినాటక', కంబోడియాలో 'ప్రాక్‌సెప్' పేర్లతో పూజలందుకోన డమే కాక జావా, చంప, బోర్నియో, బాలి, సియాం, చైనా, సింహళము మొదలగు దేశములలో కూడా వినాయక విగ్రహాలు లభ్యమగుచున్నాయి. ఇరాన్‌లో లభ్య

—రచన, ఫోటోలు: పి.కృష్ణమూర్తి

మవుతున్న వినాయకుడు గజ ముఖుడుడయినను సైనికుని వలె పంట్లాము, కోటు ధరించి కుడిచేతిలో పద్మమును పట్టుకున్నాడు. మహాయాన బౌద్ధ మతస్తులు వినాయకుని తమ దేవతగా స్వీకరించి వారి ఆలయాలలో



హేరంబ గణపతి



ఉచ్ఛిష్ట గణపతి

స్థానము కల్పించినారు. జపాన్ ప్రజలకు 'కోల్పోదెసి' అనే బౌద్ధ సన్యాసి గణపతిని పూజించే విధానాన్ని మొదట తెలిపినాడట! బుద్ధ భగవానునికి వినాయకుడని మరో పేరు ఉన్నది. వినాయకుడి జననాన్ని గురించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి.

---

వుంటాను.." సుమారు చేతులు పట్టుకుని వేడుకున్నంతపని చేశాడు పరబ్రహ్మ స్వరూపుడని చెప్పకొనబడే ఆ భగవాన్ బ్రహ్మానంద బాబాజీ, విలవిలలాడ్తూ. "కదలకుండా మీరు యిక్కడే కూర్చోండి.. మరోసారి ఈ నెంబరు ప్రయత్నించి చూస్తాను" అంటూ ఫోన్ దగ్గరకి పరుగెట్టాడు శేఖర్.

ఓ పావుగంట అవస్థపడి చేయవలసిన ప్రయత్నమంతా చేశాడు. కాని ఫోన్ మాత్రం ఎవరూ ఎత్తలేదు. ఆఖరికి ఎక్స్ఛేంజ్‌కి రింగ్‌చేసి వాకబుచేస్తే 'సారీ.. ఆ నెంబర్ అవుట్ ఆఫ్ ఫంక్షన్'అని చెప్పింది టెలిఫోనిస్ట్.

'ఓ మైగాడ్.. ఈ సంగతి కాస్తావిని బాబాజీ సొమ్మసిల్లి పోతేనో.. అసలు లేనిపోని గొడవల్లో తలదూర్చి తన తలమీదికి తెచ్చుకోటంలేదు కదా .. తనకు మాలిన ధర్మానికి పోతే ఈ భగవాన్‌జీ తన నెత్తిన బండై కూర్చుంటాడేమో .. శివశివా.. యిటువంటి చికాకు తెచ్చిపెట్టావేమిటయ్యా..'తనలో తాను తెలుగుభాషలో సణుక్కుంటూ నీరసంగా స్వామీజీని విడిచి వెళ్ళిన చోటకి వచ్చాడు శేఖర్.

ఎదురుగా కనిపించిన ఓ వింత దృశ్యం చూసి తన కళ్ళని తానే నమ్మలేకపోయాడు. మరో అడుగు ముందుకు వేయలేకపోయాడు రాజనాల రాజశేఖర్! ఆ చిన్నవాడ్ని చైతన్యశిల్పం చేసిన మెరుపు చిత్రం యిది—

భగవాన్‌జీ కూలబడి కూర్చుని వుండాల్సినచోట ఓ యిరవై ముప్ఫై మంది బ్రిటిష్ భారతీయులు గుమిగూడి ఎనలేని ఆర్భాటంతో స్వామివారికి అభ్యంగనస్నానం చేయిస్తున్నారు.

అర్ధనిమీలిత నేత్రాలతో, బక్కచిక్కిన గంభీర వదనంతో బాబాజీ ఎప్పటిలా తన భక్తులందరినీ ఆశీర్వదిస్తున్నారు. అంతవరకూ ఆయన పడ్డ అవస్థకాని, ఆవేదనకాని ఆ చిక్కిన ముఖంలో మచ్చుకైనా కనిపించడం లేదు!

ఇంగ్లాండ్ పూలదండలు మెడలో వేయించుకుని, ఏవో మంత్రాలు వుచ్చరిస్తూ ఆ మామూలు మనిషి ముందుకు నడుస్తుంటే, వెనుక భక్త పరివారం భగవాన్ బ్రహ్మానంద బాబాజీ పేరు పదేపదే పలవరిస్తూ సంబరం సాగిస్తుంటే, ఆ మనోహర దృశ్యం చూసే వాళ్ళకి చూడముచ్చటగానే వుంటుందిమరి. అంతకు కొన్ని నిముషాల ముందే ఆ మహామహుడు దారీ తెన్నూ తెలీక నెత్తీనోరూ బాదుకుంటూ విలవిలలాడాడన్న సంగతి తెలిసిన ఆ రాజశేఖర్‌కి తప్పించి!?

దగ్గరకు వెళ్ళి బాబాజీకి బైబై చెప్ప బుద్ధిపుట్టక, ఆగినచోట అలాగే నిలబడిపోయాడు రాజశేఖర్-కనుమరుగయ్యేవరకూ ఆయన వైపే దీక్షగా చూస్తూ!

స్వామీజీ మిగిల్చిపోయిన ఫోన్‌నెంబరు చీటీ మాత్రం అతడి గుప్పిటిలో గుట్టుగా యిమిడిపోయింది. దారితప్పిన దేముడ్ని సందర్శించినందుకు తను మిగుల్చుకున్న ఓ చిరకాల చిహ్నంగా?

కాని ఆ చీటీలో వున్న ఫోన్ నెంబరు రైటో-రాంగో- తేల్చుకోవాల్సిన అవసరంకాని, అవకాశంకాని ఆ పైన ఎప్పుడూ కలగలేదు రాజశేఖర్‌కి??!

*